విద్యా బలోపేతానికి ఉద్దీపకాలు: ఐటీడీఏ పీవో

విద్యార్థులకు ఉద్దీపకంలో పాఠ్యాంశాలు వివరిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్

దుమ్ముగూడెం, డిసెంబర్ 17: విద్యాబలోపేతానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్దీపకాలే మూలమని, విద్యార్థుల పాఠ్యాంశాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. మంగళవారం మండలంలోని బండారుగూడెం, రేగుంట జీపీఎస్ పాఠశాలలు, ఆర్లగూడెంలో ఏహెచ్ఎస్‌ను ఆయన సందర్శించారు. ఎస్సీ ఆర్పీ పనితీరును, ఉద్దీపకం వర్క్‌బుక్స్ పాఠ్యాంశాలను విద్యార్థులు ఏవిధంగా చదువుతున్నది... పిల్లలచే బోర్డుపై రాయించి వారి ప్రగతిని తెలుసుకున్నారు. 3 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లిష్, గణితం చదవడం, రాయడంలో వెనుకబడిపోతున్నారని అన్నారు. ఇందుకు గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుంచి కూడికలు, తీసివేతలు, గుణాకారాలు, భాగాహారాలకు సంబంధించి కృత్యాలు, చిత్రాలతో విద్యార్థి నేర్చుకోవడానికి అనుకూలంగా రూపొందించామన్నారు. ఇంగ్లిష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకాలు విద్యార్థులు సొంతంగా చేసేలా రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సోమశేఖర్, ఎస్సీఆర్పీ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెలాఖరు వరకు ఇండ్ల సర్వే పూర్తిచేయాలి

పాల్వంచ రూరల్, డిసెంబర్ 17: డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.నాగలక్ష్మి ఆదేశించారు. పాల్వంచ మండలంలోని పునుకుల, కోడిపుంజులవాగు, కిన్నెరసాని గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం ఆమె పరిశీలించారు. సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో బోగా నారాయణ, ఏపీవో రంగా, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, బాబూరావు, క్షేత్ర సహాయకురాలు సామ్రాజ్యం పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

ధనుర్మాస పూజల్లో గిరిప్రదక్షిణలో భక్తులు

భద్రాచలం, డిసెంబర్ 17: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

శ్రీరామ దీక్షల విరమణ, ధనుర్మాస పూజలు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకుల సమక్షంలో ధనుర్మాస పూజలు రెండోవ రోజు మంగళవారం జరిగాయి. తిరుప్పావై సేవాకాలం, తీర్థగోష్ఠి నిర్వహించి పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీరామదీక్ష విరమణ, ధీక్షాధారణ, సంక్షిప్త రామాయణం హవనం నిర్వహించారు. అనంతరం ఆలయంలో గిరిప్రదక్షిణ, దీక్షా విరమణ చేశారు. ధనుర్మాస పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు బంగారుహారం బహూకరణ

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామికి గుంటూరుకు చెందిన పదర్తి బ్రదర్స్ 35 గ్రాముల రూ.2.50లక్షల విలువగల బంగారుహారాన్ని మంగళవారం ఆలయ అధికారులకు అందజేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విశాఖపట్నం నర్సింహానగర్‌కు చెందిన భక్తులు ఏవీకే జగదీశ్‌కుమార్, శాంతిశ్రీ దంపతులు అన్నదానానికి రూ.లక్ష ఆలయ ఉద్యోగులకు అందజేశారు.

పర్ణశాల రామాలయంలో పునర్వసు కల్యాణం

పర్ణశాల, డిసెంబర్ 17: భద్రాచల క్షేత్రానికి అనుబంధ ఆలయం అయిన పర్ణశాల దేవస్థానంలో మంగళవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారికి మాసకల్యాణం నిర్వహించారు. తొలుత స్వామికి విశేష తిరిమంజనం నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు. చాట్ల సింహాచలం దంపతులు కల్యాణం టిక్కెట్లు పొంది కల్యాణ ఉభయదాతగా కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయ ఇన్‌చార్జి అనీల్‌కుమార్, శేషం కిరణ్‌కుమార్ చార్యులు, బార్గవాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నలదీగల నర్సింహాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలి

ఇల్లెందు, డిసెంబర్ 17: గ్రామపంచాయితీ కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని, ఉద్యోగాలకు గ్యారెంటీ లేకపోవడాన్ని నిరసిస్తూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి ముందుగా అరెస్టు చేసిన పంచాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లెందు మున్సిపల్ పరిధి భగత్‌సింగ్ సెంటర్‌లో టీయూసీఐ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వం ఒకవైపు అనుమతి ఇచ్చి, 16వ తారీకు రాత్రి నుంచి గ్రామపంచాయతీ నాయకుల ఇండ్లకు వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి బైండోవర్లు చేయడాన్ని వ్యతిరేకంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, టీయూసీఐ ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, కోశాధికారి శేషయ్య, హమాలీ యూనియన్ అధ్యక్షుడు గట్టు ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
* I, AYESHA BEGUM CHANGED MY NAME AS MOHAMMAD AYESHA BEGUM, W/O. MOHAMMAD SHOUKATH KHAN, R/O.H.No: 5-10-10, COOLI LINE, KOTHAGUDEM - 507 101, BHADRADRI KOTHAGUDEM DIST. T.G.
KMM-
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఏరియా సూపర్‌వైజర్లకు శిక్షణ

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 17: సేఫ్టీ ఆడిట్, సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై ఇల్లెందు ఏరియాలోని సూపర్‌వైజర్లకు శిక్షణ, అవగాహన కల్పించామని రిటైర్డ్ డిప్యూటీ డీజీఎంఎస్ వీ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఏరియాలోని వైసీవోఏ క్లబ్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్‌పై విదేశాల్లో శిక్షణ తీసుకుని ఇల్లెందు ఏరియా అధికారులు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, సేఫ్టీ అధికారి రామస్వామి, జేకే ఓసీ ప్రాజెక్టు అధికారి కృష్ణమోహన్, కేవోసీ పీవో గోవిందరావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

లగచర్ల బాధితులకు అండగా బీఆర్ఎస్

అశ్వారావుపేట: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే, అన్నపురెడ్డిపల్లిలో బోయినపల్లి సుధాకర్‌రావు, చండ్రుగొండలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

భద్రాచలంలో బీఆర్ఎస్ నాయకులు

జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణుల ఆందోళనలు
అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు

లగచర్ల రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉంటుందని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, వారిని వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆందోళనలకు శ్రీకారం చుట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వాడవాడలా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు బేడీలు.. మంత్రులకు జల్సాలు.. ఇదేనా ప్రజాపాలన అంటే అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.
- నమస్తే నెట్‌వర్క్

కొత్తగూడెం అర్బన్: మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, నాయకులు

దుమ్ముగూడెం: ములకపాడులో బీఆర్ఎస్ నాయకులు, ఇల్లెందు: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న హరిప్రియ,దిండిగాల, మణుగూరు టౌన్: ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

ప్రధాన ప్రాజెక్టులకు మరమ్మతులు చేపట్టాలి

అశ్వారావుపేట, డిసెంబర్ 17: నియోజకవర్గంలోని ప్రధాన ప్రాజెక్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కోరారు. మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ చండ్రుగొండ మండలంలో వెంగళరావు, ములకలపల్లిలో మూకమామిడి, అశ్వారావుపేటలో పెదవాగు ప్రాజెక్టు ప్రధానంగా ఉన్నాయని, వీటిని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలని సూచించారు. పెదవాగు ప్రాజెక్టు గత జూలై నెలలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిందని, మంత్రులు పొంగులేటి, తుమ్మల తాత్కాలికంగా రింగ్ బండ నిర్మించారని వివరించారు. అలాగే అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల పూర్తి గిరిజన గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని స్పీకర్ ప్రసాద్ ద్వారా రవాణా శాఖకు సూచించారు.

వ్యక్తి ఆత్మహత్య

ఆళ్ళపల్లి, డిసెంబర్ 17: చిట్టీపాట డబ్బులు కట్టలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆళ్ళపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై రతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పరమ రమేశ్(35) అదే గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద చిట్టీపాట పాడి డబ్బులు తీసుకున్నాడు. చిట్టీపాట డబ్బులు తిరిగి చెల్లించాల్సిందిగా పాట నిర్వహించే వ్యక్తి ఇంటికి వచ్చి అడుగుతుండడంతో డబ్బులు కట్టలేక మనస్థాపం చెందిన రమేశ్ మంగళవారం పురుగుల మందు తాగి మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లెందుకు తరలించగా డీఎస్పీ చంద్రభాను పరిశీలించారు. భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'ట్రాన్స్‌జెండర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి'

మాట్లాడుతున్న సారయ్య (సారిక)

ఇల్లెందు, డిసెంబర్ 17: అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామంటూ మేడారంలో రేవంత్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ట్రాన్స్‌జెండర్లు కోరారు. ఇల్లెందు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రాన్స్‌జెండర్ దండు సారయ్య (సారిక) మాట్లాడారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ బతుకుదెరువు కోసం ఇబ్బందులు పడుతున్న తమకు రేషన్ కార్డులు కార్డులు ఇచ్చి, ఇళ్లు నిర్మించి, ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌జెండర్లు స్వరూప, అఖిల, స్వప్న, హన్సిక, సహస్ర, రాధిక తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

పాల్వంచ రూరల్, డిసెంబర్ 17 : మండలంలోని లక్ష్మీదేవిపల్లి(ఎస్) సోషల్ వెల్ఫేర్‌లో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు జరుగనున్న సాంఘిక సంక్షేమ గురుకులాల బాలుర రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు అన్నారు. సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల ఆవరణలో జరుగుతున్న క్రీడా ఏర్పాట్లను మంగళవారం ఆమె పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 జోన్ల నుంచి 1392 మంది క్రీడాకారులు, క్రీడా ఉపాధ్యాయులు హాజరవుతున్నారని, వారికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. సమావేశంలో జోనల్ అధికారి ప్రత్యూష, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

బీమా చెక్కును అందజేస్తున్న డాక్టర్ ఎంపీ తంగిరాల, కలెక్టర్ జితేశ్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): జిల్లాలో వివిధ పథకాల లక్ష్య సాధనకు రుణాలు అందించడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని భారత ప్రభుత్వ ఫైనాన్సియల్ సర్వీసెస్ అడిషనల్ సెక్రటరీ డాక్టర్ ఎం.పీ.తంగిరాల అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నీతి ఆయోగ్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌తో కలిసి ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకు అధికారులు, జిల్లాలోని వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నీటి కుంటలు, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మునగ సాగు, మట్టితో ఇటుకల తయారీ లాంటి కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, సీపీవో సంజీవ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడ్డి, అన్ని బ్యాంకుల అధికారులు, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జీవనజ్యోతి బీమా చెక్కు అందజేత

చండ్రుగొండ, డిసెంబర్ 17: మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలోగల లక్ష్య ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన జన సురక్ష క్యాంపులో కేంద్ర ఆర్థికశాఖ అదనపు సెక్రటరీ డాక్టర్ ఎంపీ తంగిరాల, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లబ్ధిదారులకు జీవనజ్యోతి బీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక ప్రీమియం రూ.436 చెల్లిస్తే రెండు లక్షల జీవిత బీమా, రూ.20తో చెల్లిస్తే రెండు లక్షల ప్రమాదబీమా వస్తుందన్నారు. జీవితబీమాను సద్వినియోగం చేసుకోవడంలో చండ్రుగొండ మండలం, దామరచర్ల గ్రామం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విద్యాచందన, రాష్ట్ర ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ ప్రకాశ్ చంద్రబేరర్, ఎస్‌బీఐ డీజీఎం ఎఫ్ఐ ఎస్ఎల్ బీసీ ప్రశాంత్‌కుమార్, ఏవో వరందల్ ఘన శ్యామ్‌సోలంకి, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

వలస ఆదివాసీలకు అండగా ఉంటాం: ఎస్పీ

వలస ఆదివాసీలకు నిత్యావసరాలు అందజేస్తున్న ఎస్పీ రోహిత్ రాజు, పోలీసు సిబ్బంది

ఆళ్లపల్లి, డిసెంబర్ 17: వలస ఆదివాసీలకు అండగా ఉంటామని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం మండలంలోని మర్కోడు నుంచి రోడ్డు మార్గం లేని అడవి రామావరం గ్రామానికి ద్విచక్ర వాహనం ద్వారా సిబ్బందితో కలిసి ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీ గోత్తికోయ గ్రామాన్ని సందర్శించారు. ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను ఆదేశాల మేరకు గుండాల, ఆళ్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో గోత్తికోయ గుంపులో స్థానికి పీహెచ్‌సీ వైద్యురాలు సంఘమిత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 120 కుటుంబాలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందు పాషా ఆధ్వర్యంలో వలస ఆదివాసీ కుటుంబాలకు సోలార్ లైట్లు, నిత్యావసరాలు, దోమ తెరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైన కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. నిషేదిత మావోయిస్టులకు ఎలాంటి సహాయసహకారాలు అందించ కూడదని అన్నారు. కార్యక్రమంలో టేకులపలి, గుండాల సీఐలు సురేశ్, రవీందర్, ఆళ్లపల్లి, గుండాల ఎస్సైలు రతీష్, శ్రీకాంత్, ఫౌండేషన్ సభ్యులు షేక్ అక్రం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించిన పీవో

భద్రాచలం, డిసెంబర్ 17: పట్టణంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఐటీడీఏ పీవో రాహుల్ మంగళవారం పరిశీలించి సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, ఎస్‌హెచ్‌జీ సభ్యులు కొర్సా జ్యోతి, ప్రేమ్ శ్రీదేవి, బీసీ సభ్యులు రత్నం రమాకాంత్, ఎస్సీ, ఎస్టీ సభ్యులు చింతిరాల రవి, కుమార్, మానే కమల పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

టేకులపల్లి, డిసెంబర్ 17: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాలరావు అన్నారు. మంగళవారం మండలంలోని సులానగర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీందర్‌రావు, ఎంపీవో గణేశ్‌గాంధీ, సులానగర్ కార్యదర్శి పవిత్ర పాల్గొన్నారు.

బాక్సింగ్ జట్టు ఎంపికలు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 17 : కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో ఈ నెల 19వ తేదీన ఉదయం 8:30 గంటలు బాక్సింగ్ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేశ్ తెలిపారు. సబ్ జూనియర్ గర్ల్స్, బాయ్స్, 20, 21 సీనియర్ మెన్ 22, 23 తేదీల్లో ఈ నెల షేక్ పేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం హెడ్ కోచ్ సత్యబాబు 9299903203, కోచ్ శ్రీనివాస్ 8039378886 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

అటవీ అధికారుల పర్యటన

జూలూరుపాడు, డిసెంబర్ 17 : అటవీప్రాంతాల్లో ఉన్న గిరిజనుల కోసం సోలార్ యూనిట్లను నెలకొల్పనున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సూరారం కార్యదర్శితో కలిసి మునియాతండా, సూరారం గ్రామాల సమీపంలో భూములను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో మండల ఏఈ, ఏవో, ఆర్ఐ, సిబ్బంది హనుమ, ఎఫ్ఎస్‌వో నరసింహారావు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

జూలూరుపాడు, డిసెంబర్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎస్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో వల్లోజి రమేశ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఎస్‌కే ఉమర్ మాట్లాడుతూ... పేదలందరికీ ఎవరి స్థలంలో వారికి ఇళ్లు ఇవ్వాలని, ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరారు. నరసింహారావు, నరసింహ, గోపి, సురేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలి

అశ్వారావుపేట, డిసెంబర్ 17: అంగన్‌వాడీ టీచర్లంతా సమయ పాలనను కచ్చితంగా పాటించాలని సీడీపీవో ముత్తమ్మ సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ప్రాజెక్టు స్థాయిలో జరిగిన సమావేశంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణపై పలు సూచనలు చేశారు. సమావేశంలో సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, నాదేళ్ళ సౌజన్య, వరలక్ష్మి, పద్మావతి, బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులకు బలమైన ఉద్యమ కేంద్రం ఇల్లెందు

ఇల్లెందు, డిసెంబర్ 17: నిజాం కాలం నాటి నుంచే కమ్యూనిస్టులకు బలమైన ఉద్యమ కేంద్రం ఇల్లెందు అని జిల్లా మహాసభల గౌరవాధ్యక్షుడు సోమయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి కనకయ్య అన్నారు. మంగళవారం పట్టణంలో ఏలూరి భవనంలో విలేకరులతో మాట్లాడారు. నిజాం కాలంలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభ కాలం నుంచి కమ్యూనిస్టులకు బలమైన ఉద్యమ కేంద్రం ఇల్లెందు అని, తొలిసారి ఈనెల 20, 21వ తేదీల్లో సీపీఎం మహాసభలు నిర్వహించడం శుభప్రదం అని అన్నారు. ఆలేటి కిరణ్, మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేశ్, అబ్దుల్ నబీ, కొండపల్లి శ్రీధర్, రేపాకుల శ్రీనివాస్, తాలూరి కృష్ణ, అబ్బాస్, మోహన్‌రావు పాల్గొన్నారు.

వినాయకపురంలో సెమీ క్రిస్మస్

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17: మండలంలోని వినాయకపురం గ్రామంలోగల చర్చీలో మంగళశారం సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో డెన్ని ఇశ్రాయేలు, కాకా చంద్రం, ప్రభుదాస్, దేవదాస్, ఏసురత్నం, భాస్కరావు, కరుణకార్, కృపాకర్, రమేశ్, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహారావుకు మెచ్చా నివాళి

దమ్మపేట రూరల్, డిసెంబర్ 17: దమ్మపేట గ్రామానికి చెందిన చిలకా నర్సింహారావు మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. మా జీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నర్సింహారావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో అబ్దుల్ జిన్నా, పాకనాటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మణుగూరు టౌన్, డిసెంబర్ 17: రానున్న పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని దమ్మక్కపేట పంచాయతీ చిక్కుడుగుంటలో దరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ నాయకుడు, కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.

ఓటరు నమోదుకు అవగాహన

బూర్గంపహాడ్, డిసెంబర్ 17: స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా మంగళవారం బూత్‌లెవల్ అధికారులతో స్పెషల్ సమ్మరీ ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు అవగాహన నిర్వహించారు. ఓటరు అవగాహనలో భాగంగా ఐకేపీ మహిళలతో రంగోలి పోటీలు నిర్వహించి ఎంపీడీవో జమలారెడ్డి బహుమతులు అందజేశారు.

విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలి

దుమ్ముగూడెం, డిసెంబర్ 17: త్వరలో జరగనున్న ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు వత్తిడి లేకుండా సమయపాలన పాటించి విజయం సాధించాలని ఇంటర్ విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శ